# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 20 జూలై 2025 | ■ 11 పేజీలు





## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు
- వెడ్మ ఫౌండేషన్‌కు డిజిటల్ మైక్రోఫైనాన్స్‌కు ఎటువంటి సంబంధం లేదు
- మైక్రోఫైనాన్స్ చైర్మన్ కుటిల మానసత్త్వాన్ని గమనించి నాలుగు నెలల క్రితమే అతన్ని వెళ్లగొట్టా.. తనవద్దకు రావద్దని కూడా హెచ్చరించా..
- మైక్రోఫైనాన్స్ కార్యాలయ ప్రారంభోత్సవానికి నేను దూరంగా ఉన్నా
- ప్రారంభోత్సవానికి వెళ్ళింది బీజేపీ, బీఆర్ఎస్ నాయకులే
- డిజిటల్ మైక్రోఫైనాన్స్ చైర్మన్‌తో చేతులు కలిపి సన్మానాలు చేయించుకొన్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను సోషల్ మీడియాలో ఎందుకు ప్రశ్నించరు..?
- మైక్రోఫైనాన్స్ యాజమాన్యంతో తనకు ఎలాంటి సంబంధం లేకున్నా పని గట్టుకొని తనపై అసత్య ప్రచారం..
- తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై పరువు నష్టం దావా వేస్తా
- యువకులు మోసగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలి
- ఆదిలాబాద్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రెస్ మీట్



# ఆదివాసీ పేద ఎమ్మెల్యే ఎదుగుదలను చూసి
# ఓర్వలేకనే అభాసుపాలు చేసే కుట్ర

**ఆదివాసీ పేద ఎమ్మెల్యే అయిన తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తనను అభాసుపాలు చేసి రాజకీయంగా అణగ దొక్కకెందుకు కుట్ర జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆవేదన వ్యక్తం చేసారు.** డిజిటల్ మైక్రోఫైనాన్స్ చైర్మన్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి డబ్బులు దండుకొని ఫరారైన అంశంలో వెడ్మ ఫౌండేషన్‌పై ప్రతిపక్ష పార్టీల వారు, సామాజిక మాధ్య మాలు నిర్వహించే వారు అసత్యపు ప్రచారం చేస్తు ఎమ్మెల్యే పేరును, వెడ్మ ఫౌండేషన్ పేరును అబాసూపాలు చేస్తున్న విషయాలపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పందించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన వివరణ ఇచ్చారు. వెడ్మ ఫౌండేషన్‌కు డిజిటల్ మైక్రోఫైనాన్స్‌కు ఎటువంటి సంబంధం లేదని, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తనను బద్నాం చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కుటిల తత్వాన్ని గమనించి నాలుగు నెలల క్రితమే అతడిని వెళ్లగొట్టానని తనవద్దకు మరోసారి రావద్దని కూడా హెచ్చరించానని ఆయన స్పష్టం చేశారు.






11




## విద్యార్థులు కష్టపడి చదవుకోవాలి

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- విద్యార్థులకు పాఠాలు బోధన



## ఫోన్ పోయిందా

- సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి ■ 900 ఫోన్లు రికవరీ
- ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు ఫోన్‌లు అందజేసిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## బోనం వైభవం

బోనం... అంచలంచెల నమ్మకం...స్వచ్ఛమైన భక్తికి ప్రతిరూపం వెల్లివెరిసే అధ్యాత్మికతకు చిరునామా. అంతా మంచే జరగాలని కోటి మొక్కులతో మనస్ఫూర్తిగా సమర్పించే రూపం... సనాతన ఆచరణానికి నిదర్శనం. ఊపు ఇచ్చే పోతరాజుల నృత్యాలు, విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, మేళతాళాలు, బాజాభజంత్రీలు, శివసత్తుల సిగాలు, అచ్చ తెలుగు వస్త్రధారణలో మహిళలు కన్నుల పండువగా సాగే ఊరేగింపు ఆషాఢ మాసంలో జరిగే అధ్యాత్మిక సందడి తెలంగాణ సాంస్కృతికి దర్పణం పడుతుంది.




2


## అరుదైన సీతాకోక చిలుక

కవ్వాల్ టైగర్ రిజర్వులో మంకీ పజిల్ బట్టర్‌ఫ్లై గుర్తింపు





## విద్యార్థులు కష్టపడి చదివి
# ఉన్నత స్థాయికి చేరుకోవాలి

■ కొరటికల్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మామడ, జూలై 20 (ప్రభాత సమాచారం)**

మామడ మండలంలోని కొరటికల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు స్వయంగా భోజనం వడ్డించారు. తర్వాత చిన్నారులతో కలిసి కూర్చొని ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం తిన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. నీరు పోసిన కలెక్టర్, ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, మండల ప్రత్యేక అధికారి రాజనర్సయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# రెవెన్యూ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

రెవెన్యూ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, తిరస్కరణలు జరిగితే స్పష్టమైన కారణాలతో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని సమీకరించుకోవాలని సూచించారు. అలాగే, త్వరలో జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన సందర్భంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. మండలాల్లో, పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, డిఎస్‌ఓ రాజేందర్, తహసీల్దార్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.



## విద్య ఆవశ్యకతను
# తెలుసుకోవాలి

### జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం

**మంచిర్యాల, జూలై 20 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరు విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలని, దైనందిన జీవితంలో చదువు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్ ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ అవకాశాన్ని ప్రజలకు తెలియజేసి అడ్మిషన్లు చేయడంపై జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, టాస్ పరిశీలకులు విజయకృష్ణ, భగీరథ, ఎ.సి.జి.ఈ. దామోదర్, సెక్టోరియల్ అధికారి చౌదరిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ టాప్ ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ అడ్మిషన్ చివరి తేదీని ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, జిల్లా నుండి 2 వేల 500 మంది అడ్మిషన్ పొందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. బడి మధ్యలో మానివేసిన పిల్లలు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ పనులు చేసుకునే వయోజనులకు చదువు ప్రాముఖ్యతను తెలిపి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి. పందు జనార్ధన్, బండ శాంకరి, సుమన్, మెప్మా టి.పి.ఎం.లు, ఓపెన్ స్కూల్ సెంటర్ సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది పశువులు పట్టివేత

**బెజ్జూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్నట్లు బెజ్జూర్ ఎస్సై సర్తాజ్ పాషా తెలిపారు. శనివారం బెజ్జూర్ మండలంలోని గోల్కొండ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన వెలుగు చూసింది. చింతలమానేపెల్లి మండలం నుండి పెంచికల్‌పేట్ వైపు రెండు బొలెరో వాహనాల్లో పది పశువులను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు వాహనాలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురిపై కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఘటనపై విచారణ కొనసాగుతున్నది అని పేర్కొన్నారు.

# అరుదైన సీతాకోక చిలుక

### కవ్వాల్ టైగర్ రిజర్వులో మంకీ పజిల్ బట్టర్‌ఫ్లై గుర్తింపు

**మంచిర్యాల, జూలై 20 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని చెన్నూర్ అర్బన్ పార్కులో బటర్ ఫ్లై పరిశోధకుడు డాక్టర్ రమ్జాన్ విరాని, జిల్లా అటవీ అధికారి శివ్ ఆషిష్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో శాస్త్రవేత్త డాక్టర్ రమ్జాన్ విరాని అరుదైన మంకీ పజిల్ బటర్ ఫ్లైని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలిసారి మంకీ పజిల్ బటర్ ఫ్లై సంచరిస్తూ కనబడిందని, ఈ జాతి బటర్ ఫ్లైలకు హిండ్ వింగ్స్‌పై 'మంకీ ఫేస్' ఆకారాన్ని పోలిన గుర్తింపులతో ప్రత్యేకత ఉంటుందని వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ జాతి పశ్చిమ కనుమలు, తూర్పు గాట్స్, ఒడిశా వంటి ప్రాంతాల్లో మాత్రమే కనిపించేదని, ఇప్పుడు తెలంగాణలో కనిపించడం ఈ జీవజాతి వ్యాప్తిని సూచించే ప్రాధాన్యమైన పరిణామంగా భావిస్తున్నామని తెలిపారు.



# కేజీబీవీలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం: స్పెషల్ ఆఫీసర్ సునీత

**మందమర్రి, జూలై 20 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉర్దూ మీడియంలో ఇంటర్మీడియట్లో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడారు. ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో సీఈసీ గ్రూపులో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 21న సోమవారం కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ఆసక్తిగల విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాల కోసం 8008978234 నెంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.



# నేడు మహంకాళి బోనాలు

**ధమందమర్రి, జూలై 20 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని బురదగూడెం త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవి ఆలయంలో ఆషాఢ మాసం బోనాల జాతరను విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు సతీష్ భవాని తెలిపారు. ఆషాడమాసంను పురస్కరించుకొని నేడు బోనాల జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు.




# విద్యార్థులతోనే సమాజంలో మార్పు

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్
- విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి
- కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



**ఆదిలాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని అంకోలీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఆరోగ్య జాతర గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య జాతర కార్యక్రమంలో విద్యార్థులు గ్రామసభ, డ్రగ్స్‌పై ప్రదర్శించిన ప్రదర్శనను తిలకించి అభినందించారు. స్టూడెంట్ చాంపియన్‌లకు సర్టిఫికెట్‌లు అందించారు. అనంతరం న్యూట్రి గార్డెన్ ఆరోగ్య తోట, వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి, బియ్యాన్ని పరిశీలించి, విద్యార్థులతో భోజనం చేస్తూ ముచ్చటిస్తూ భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థులతోనే సమాజంలో మార్పు, మంచి ఆరోగ్య అలవాట్లు , చెడు అలవాట్లు దరిచేరకుండా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి, భవిష్యత్తులో వారు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, విద్యార్థులు డ్రగ్స్ పై చేసిన స్క్రిప్ట్ చాలా బాగుందని , మంచి ఆరోగ్య అలవాట్లతో చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకున్నారని, చెడు వ్యసనాలకు బానిసై సరిగా చదువుకోలేక భవిష్యత్తులో ఎదగలేకపోయారన్న విద్యార్థులు చేసిన ప్రదర్శనను అభినందించారు. విద్యార్థి దశలోనే మంచి నడవడికతో, చదువు పై దృష్టి కేంద్రీకరించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మరొకరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, అందుకు ఇప్పటి నుండే కష్టపడి చదవాలని, మంచి మార్గం లో నడవాలని హితువు పలికారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో ప్రతి రోజూ ఆరు అంశాల పై అవగాహనతో పాటు వినూత్నంగా ప్రతీ నెల మూడవ శనివారం ఆరోగ్య జాతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులతో గ్రామసభ ఎలా నిర్వహిస్తారు, గ్రామసభలో సమస్యల పరిష్కారం, అందులోని అంశాల పై స్క్రిప్ట్ వివిధ అంశాలపై ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం న్యూట్రీ గార్డెన్ ఆరోగ్య తోటలో, వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి, మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం ఉందా, లేదా పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. సివిల్ సప్లై ద్వారా సరఫరా అవుతున్న బియ్యాన్ని పరిశీలించి, వివరాలను ప్రధానోపాధ్యాయులును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అధికారి, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై

# అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

### సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపైత కఠిన చర్యలు తీసుకోవాలి

**జన్నారం, జూలై 20 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ, అహర్నిశలు ప్రజాసేవ గిరిజన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్‌పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే ఊరుకోబోమని ఆదివాసీ గిరిజన సంఘం జన్నారం మండల అధ్యక్షుడు రాయి సిండ్డం కాళీ, మండల ఏఎంసీ డైరెక్టర్ సోనేరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన పత్రిక విలేకరులతో మాట్లాడారు. ఎస్.కె గ్రూప్స్ కృష్ణ, డిజిటల్ మైక్రో ఫైనల్స్‌కు ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పై బిఆర్ఎస్, బిజెపి నాయకులు బురద చల్లాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హడాయి హనుమంతరావు, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు కురుమేత ధర్మ పటేల్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు మరస కోల వసంత్ పటేల్ పరిశాక జైతు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్



**ఆదిలాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

ప్రతినెలా తనిఖీలలో భాగంగా శనివారం స్థానిక శాంతినగర్ లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పలువురు ప్రధాన పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. గోదాములలో ఈవీఎంలు సరిగా ఉన్నాయా లేదా ఏదైనా సమస్యలు తలెత్తాయా అన్న కోణంలో తనిఖీ చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాముల వద్ద ఉన్న భద్రతా సిబ్బందితో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వారికి కలెక్టర్ సూచించారు.

# ఖానాపూర్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**ఖానాపూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించినారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు తయారుచేసిన ఆహార పదార్థాలను, వివిధ రకాల ఉత్పత్తులను ఇందులో ప్రదర్శించినారు. పట్టణ ప్రముఖులు, ప్రజలు ఫుడ్ ఫెస్టివల్ ను సందర్శించి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యుల తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను, వస్తువులను కొనుగోలు చేసినారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుభాష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ స్రవంతి లు ఫుడ్ ఫెస్టివల్ ను ఉద్దేశించి మాట్లాడినారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు ఆరపదార్థాలు, వివిధ రకాల ఉత్పత్తుల తయారీపై దృష్టి పెట్టాలని అన్నారు. వివిధ రకాల ఉత్పత్తుల తయారీపై త్వరలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, మెప్మా సిబ్బంది రాజేందర్, నారాయణ, వరలక్ష్మి, రాజు, మంగమ్మ, సులోచన, రాజలింగం, రమాదేవి, లావణ్య, వరలక్ష్మి, రామలక్ష్మి,సునిత తదితరులు ఉన్నారు.



### సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**బజార్‌హత్నూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

రైతులు తమ పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి పర్వీజ్ అహ్మద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పశువైద్యాశాలలో ఉచిత లంపి స్కిన్ (ముద్ద చర్మ వ్యాధి) నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముద్దపు చర్మవ్యాధి సోకితే పాడి రైతుకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుందని అన్నారు. కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 23న మినీ జాబ్‌మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**మంచిర్యాల, జూలై 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు ఈ నెల 23వ తేదీన ఉదయం 10.30గంటలకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. టాటా డ్రైవ్ (25 పోస్టులు - హైదరాబాద్‌లో), ఎల్ టి ఫైనాన్స్ (20 పోస్టులు-మంచిర్యాలలో), ఆర్.బి.ఎల్. బ్యాంక్ (50 పోస్టులు - హైదరాబాద్‌లో), హెచ్.డి.బి. ఫైనాన్షియల్ సర్వీసెస్ (50 పోస్టులు %-% హైదరాబాద్‌లో), పాక్స్ (15 పోస్టులు-హైదరాబాద్), హాప్పీ మొబైల్స్ (20 పోస్టులు-మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో), సీతారాం స్పిన్నర్స్ ప్రై.లి. (100 పోస్టులు-మేడ్చల్లో), బిగ్-సి మొబైల్స్ (10 పోస్టులు-మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో) సంస్థలలో అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా వివిధ విభాగాలలో పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9502786438, 7702284181, 9963452486, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుడు జాన్సన్‌నాయక్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**జన్నారం, జూలై 20 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం కలమడుగులో గ్రామంలో శనివారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జంగం సంతోష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖానాపూర్ నియోజకవర్గంలో యువత 1000 మందికి పైగా నిరుద్యోగులకు ప్రయివేటు ఉద్యోగాలు కల్పించి, వారి కుటుంబాలకు అండగా నిలిచిన మహా నేత జాన్సన్ నాయక్ అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో యువతకి ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడంలో జాన్సన్ నాయక్ చేసిన సేవలు అభినందనీయమన్నారు. జాన్సన్ నాయక్ లాంటి నాయకున్ని రాబోయే రోజుల్లో ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇక్కడ యువతకు ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇలాంటి నాయకునికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కలమడుగు నరనారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్వదేశ్ రావు, జక్కుల శ్రీను, పెద్దోళ్ల శంకర్, దేవేందర్, బుచ్చన్న, రాజేశం, అంజి, గోపి, ఇమ్రాన్, ఉదయ్, కిరణ్, రవి, సత్తాన్న, మధు తదితరులు పాల్గొన్నారు.





# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### కట్టు బట్టలతో మిగిలిపోయిన పేద కుటుంబం - ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**కుభీర్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చాత గ్రామంలో ఒక నిరుపేద కుటుంబం నివసించే ఇల్లు అగ్ని ప్రమాదంలో ఆహుతైంది. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం చాత గ్రామానికి చెందిన పూజారి శాంతా బాయికి చెందిన నివాసముందే రేకుల పైకప్పు కలిగిన ఇంటిలో మధ్యాహ్నం స్తంభం నుండి ఇంటిలోకి వచ్చే విద్యుత్ తీగలు ఒకదానికొకటి చుట్టుకుని ఇంట్లో మంటలు చెలరేగడంతో అందులో నుండి పొగలు రావడం ప్రారంభమయ్యాయి. ఇరుగు పొరుగు వారు గమనించి శస్త్ర చికిత్స చేసుకొని భైంసా పట్టణంలోని ఆసుపత్రిలో ఉన్న శాంతా బాయికి సమాచారం అందించారు. తలుపులు తీసి మంటలను ఆర్పమని ఆమె కోరడంతో గ్రామస్తులు వెంటనే భైంసాలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శకటంతో గ్రామానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఇల్లు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. ఇంట్లో ఉన్న రూ. 50 వేల నగదు, నిత్యవసర సరుకులు, బట్టలు, వంట పాత్రలు, టీవీ, బీరువా, సిలిండరు, పట్టా పాస్ పుస్తకాలు, వివిధ దాక్యుమెంట్లు, కుమారుడి విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు ఇంటిలోని ఏ చిన్న వస్తువు కూడా మిగలకుండా పూర్తిగా కాలిపోయాయని వాపోయారు. సుమారు రూ.3 నుండి రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కట్టు బట్టలతో మిగిలిపోయిన కు టుంబ సభ్యుల రోదనలు అక్కడి వారిని కలిచి వేశాయి. కుభీర్ ఎస్సై కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన నష్టం గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. కట్టుబట్టలే మిగలడంతో తమను ప్రభుత్వంతో పాటు దాతలు ఆదుకోవాలని వేడుకున్నారు. ఇదిలా ఉండగా అగ్ని ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

## వర్షాల కోసం కప్పతల్లి ఆటలు

**మందమర్రి, జూలై 20 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నప్పటికీ వర్షాలు కురువక పోవడంతో వర్షాలు కురిపించు వరుణ దేవుడా అని వేడుకుంటూ మండలంలోని పొన్నారం గ్రామంలో శనివారం కప్పతల్లి ఆటలు ఆడారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా కప్పతల్లి ఆట ఆడారు. రోకలికి తగిలించి దప్పుచప్పుళ్లతో గ్రామంలో ఇంటింటికి తిరిగారు. ఇండ్ల వద్దకు వచ్చిన వారికి ప్రతీ ఒక్కరూ బిందెలతో నీళ్లు పోస్తూ వరుణుడు కరుణించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో వానలు కురువాలంటే పెద్దలు గ్రామాల్లో కప్ప తల్లి ఆట ఆడేవారని వరుణుడు కరుణించి వర్షాలు కురిసేవని అన్నారు. అదే పద్ధతిని ఇప్పుడు పాటిస్తున్నామన్నారు. గ్రామంలోని యువకులు చిన్నారులు కేరింతలు చేస్తూ ఉత్సాహంతో కప్ప తల్లి ఆట ఆడారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెంచాల మధు,మాసు సంతోష్ కుమార్, రాజలింగు, లింగయ్య పాల్గొన్నారు.



## బ్యాంక్ ఆఫ్ బరోడా వార్షికోత్సవం

**నిర్మల్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో బ్యాంక్ ఆఫ్ బరోడాలో 118 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, నిర్మల్ పట్టణంలోని వ్యాపారస్తులు, వినియోగదారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా అందిస్తున్న సేవలను ఖాతాదారులకు మేనేజర్ వివరించారు.



# ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోండి

### బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్

**బెల్లంపల్లి, జూలై 20 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని చిన్నతరహా, పెద్దతరహా వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ టి రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని వ్యాపార సంబంధిత షాపులకు ట్రేడ్ లైసెన్స్ రిన్యువల్‌ను వెంటనే చెల్లించుకోవాలని కోరారు. ఇంతవరకు ట్రేడ్ లైసెన్స్ పొందని వారు లేదా లైసెన్స్ ఫీజు బకాయిలు చెల్లించనివారు ఫీజును వెంటనే మున్సిపాలిటీకి చెల్లించాలని పేర్కొన్నారు. రెన్యువల్, అందుకు సంబంధించిన ఫీజు చెల్లించని వ్యాపారులపై గరిష్ఠంగా రూ.5,000/- నుంచి రూ.10,000/- వరకు జరిమానా విధించబడుతుందనీ తెలిపారు. అవసరమైతే సంబంధిత షాప్‌పై 25 రెట్లు పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు వ్యాపారస్తులపై తెలంగాణ మునిసిపల్ చట్టం%-%2019 ప్రకారం తగిన శాసన చర్యలు తీసుకోబడతాయనీ మున్సిపల్ కమిషనర్ కన్నీరు రమేష్ ఆ ప్రకటనలో వివరించారు.





## వీపీవో విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

మావల పోలీస్ స్టేషన్‌ను శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. రానున్నది ఎన్నికల సమయం ప్రతి ఒక్కరూ పూర్తి సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. పట్టణంలో మరియు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న వార్డుల మరియు గ్రామాల కు కేటాయించిన విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలాంటి సమాచారం అయినా ముందుగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ కు అందే విధంగా సమాచార వ్యవస్థను నిర్మించుకోవాలని సూచిం చారు. ప్రతి ఒక్క పోలీసుకు క్రమశిక్షణ, సమయపాలన తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసు కు శుభ్రమైన యూనిఫామ్, నీట్ సేవింగ్ అందాన్ని తీసుకొస్తాయని వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. స్టేషన్లో ఉన్న పాత వాహనాలపై తగు చర్యలను తీసుకోవాలని ఆదేశిం చారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవం గా వ్యవహరిస్తూ త్వరితగతిన సిబ్బందిని కేటాయించి సత్వర న్యాయం అందించే విధంగా ప్రజలలో పోలీసు పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారి తో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసి కోర్టులో కేసుల స్థితిగతులపై నేరస్తులకు శిక్షలు పడేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పోలీస్ స్టేషన్ నందు రోల్ కాల్ నిర్వహిస్తూ సిబ్బంది పనితీరును పరిశీలించాలని సూచించారు. రాత్రి సమయంలో బీట్ సిస్టం సక్రమంగా నిర్వర్తిస్తూ ఎలాంటి దొంగతనాలు నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఎలాంటి సమాచారమైన అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గంజాయి, పేకాట, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. డయల్ 100 సిబ్బంది సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకొని బాధితులకు ఎలాంటి నష్టం చేకూర్చకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పి జీవన్ రెడ్డి, మావల సిఐ స్వామి, ఎస్సైలు ఎల్ ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి, యూనుస్, ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

**ఆదిలాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలందరికీ అవగాహన అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్)లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు.



జిల్లా వ్యాప్తంగా ఈ వారం రోజులకు గాను 9 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందులో ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని ఉదాహరణను తెలియజేశారు. ఇన్స్టాగ్రామ్ నందు బిజినెస్ ఆఫర్ అంటూ స్టాక్ మార్కెటింగ్ లో ఇన్వెస్ట్మెంట్ అంటూ బాధితుని వద్ద నుండి దాదాపు 1,20,000 తస్కరించి మోసం చేయడం జరిగింది. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. లోన్ యాప్ల ద్వారా అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోన్ ఆప్ ద్వారా ఒక బాధితుడు 16,000 లోన్ ఫీజులు లోన్ చెల్లింపులు అంటూ పోగొట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టణంలో కేవైసీ అప్డేట్ పేరుతో ఐసిఐసిఐ బ్యాంకు పేరుతో కస్టమర్ కేర్ నుండి మాట్లాడుతున్నామంటూ బ్యాంకు వివరాలను తస్కరించి దాదాపు 16 వేల రూపాయలను బాధితుల నుండి తస్కరించడం జరిగిందన్నారు. మిల్క్ బిజినెస్ చేస్తామంటూ మిల్క్ ప్రొడక్ట్ మిల్క్ వివరాలు అందజేసిన లింకులో ఉన్నాయి ఓపెన్ చేయండి అంటూ లింకును ఓపెన్ చేయడం వల్ల బాధితుని అకౌంట్ నుండి 15వేల రూపాయలను నేరగాళ్లు తస్కరించారు.



# నేటి నుంచి తాండూర్‌లో మగ్దూంషా, మక్కుషా బాబా దర్గా ఉత్సవాలు

**తాండూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)** తాండూర్ మండల కేంద్రంలోని మగ్దూంషా, మక్కుషా బాబాల దర్గా వద్ద ఈ నెల 20, 21 తేదీలలో ఉర్సు ఉత్స వాలు జరుగనున్నాయి. గత వంద సంవత్సరాల నుంచి అనవాయితీగా వస్తున్న ఉర్సు ఉత్సవాలను మతాలకతీతంగా మండలంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా జరుపు కుంటారు. దీంట్లో భాగంగా మొదటి రోజు ఆదివారం దర్గా కమిటీల ముస్లిం పెద్దల ఇంటి నుంచి సందల్ షరీఫ్ ను ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ఊరేగింపుతో దర్గా వద్దకు తీసుకువచ్చి మగ్దూంషా, మక్కుషా మజర్ వద్ద పూలచాదర్ సమర్పిస్తారు. రెండో రోజు సోమవారం కూడా ఈ ఉర్సు ఉత్సవాలు కొనసాగుతాయి. రెండు రోజుల పాటు కొనసాగే ఈ ఉర్సు ఉత్సవాలకు స్థానికులు, జిల్లా వాసులే కాకుండా ఇతర జిల్లాలు, మహారాష్ట్ర నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటారు. అలాగే రెండు రోజుల పాటు జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రాణి తబస్సుం అండ్ పార్టీ, నుస్రత్ సుల్తాని అండ్ పార్టీ ఖవ్వాలి ముఖాబిలా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడుబానయ్య, ఉపాధ్యక్షుడు అతర్ హుస్సేన్, సెక్రటరీ ఎంఎ ఖలీల్, సభ్యులు కోరారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# కోడిగుడ్ల సరఫరాకు టెండర్లు

**ఆసిఫాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని గిరిజన సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఆగ్మార్క్ నియమాల ప్రకారం కోడిగుడ్ల సంఫరా చేసేందుకు టెండర్లు తీసుకుని ఖరారు చేస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఆన్‌లైన్ టెండర్ల స్వీకరణపై అధికారులు, కాంట్రాక్టర్లతో ప్రీ బిడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఆగ్మార్క్ నియమాల ప్రకారం అవసరమైన కోడిగుడ్లను సరఫరా చేసేందుకు టెండర్లు నిర్వహిస్తామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో అవరమయ్యే 2 కోట్ల 6 లక్షల 33 వేల, 123 గుడ్లను సరఫరా చేసేందుకు ఆన్‌లైన్ ద్వారా టెండర్లు స్వీకరించనున్నామని చెప్పారు. ఈ నెల 21 తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు బిడ్ డాక్యూమెంట్లను డౌన్‌లోడ్ చేసుకుని ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పిం చాలని తెలిపారు. సమర్పించిన బిడ్‌ల హార్డ్ కాపీలను ఆగస్టు 6వ తేదీన కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కుల ముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పిం చాల న్నారు. ఆగస్టు 7న టెక్నికల్ బిడ్‌లు, ఆగస్టు 8న ధరల బిడ్‌లను తెరవనున్నామని తెలిపారు. టెండర్లు సమర్పించే కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం అవసర మయ్యే ధ్రువపత్రాలను టెండర్లతో జతపర్చాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్, విద్యాశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే రామారావు పటేల్



**తానూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)** పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ దవాఖానల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశా రు. దవాఖానలో నెలకొన్న పరిస్థితుల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండడంతో మండల ప్రజల ఫిర్యాదులతోనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. హాస్పిటల్‌లో సిబ్బంది నిర్లక్ష్యం పట్ల వారిని హెచ్చరించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా సిబ్బంది లేకపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారితో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్లక్ష్యాన్ని తెలియజేశారు. వీరి వెంట బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు శివాజీ పటేల్, చిన్నారెడ్డి, మారుతి, దేవి దాస్ పటేల్, సోమనాథ్, ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి



**తాండూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)** సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ వో సుధాకర్ నాయక్ సూచించారు. శనివారం మంచిర్యాల జిల్లా తాండూరు మండల పరిధిలోని ఎంవీకే 3 ఇంక్లైన్ గ్రామంలో తాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇంటింటికీ వైద్య పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాటిని అరికట్టేందుకు ప్రజలను చైతన్య పరచాలన్నారు. నివాసాల పరిసరాల్లో దోమల పెరుగుదలకు కారణమయ్యే వాటిపై అవగాహన కల్పించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విష జ్వరాల పట్ల ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం తాండూర్ వైద్య బృందం ఇంటింటికి తిరిగి మలేరియా, డెంగితోపాటు సీజనల్ వ్యాధులను కట్టడి చేయడానికి, పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యురాలు ఝాన్సీ, సూపర్‌వైజర్ రమాదేవి, దౌలత్, ఎఎన్ఎంలు స్రవంతి, పారిజాత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూరియా అందక

# రైతుల అవస్థలు

**చింతలమానేపల్లి, జూలై 20 (ప్రభాత సమాచారం)** యూరియా అందక రైతులు అవస్థలు పడుతూ ఉంటే పట్టించుకోని రేవంత్‌రెడ్డి తానే ఇంకా పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎద్దేవా చేశారు. చింతలమానేపల్లి మండం డబ్బా గ్రామంలో యూరియా పంపిణీ కేంద్రంలో శనివారం రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు రాజ్యం తామే తెచ్చామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు యూరియా ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజాపాలన రైతు రాజ్యం అంటే రైతులను రోజంతా క్యూలైన్లలో నిలబెట్టడమా అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఐదుళ్లుగా ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు యూరియా పంపిణీ ఆపేయడం సరికాదన్నారు. విత్తనాలు ఇచ్చి వారి పంటను కొనుగలు చేసే ప్రభుత్వం వారికి యూరియా ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ఎకరానికి రెండు యూరియా బస్తాలు ఇవ్వాల్సిన చోట ఒకటి ఇస్తున్నారని అవి కూడా సకాలంలో ఇవ్వడం లేదని చెప్పారు. ఇంకో ఐదు రోజులు యూరియా అందక పోతే పంట నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు కావాల్సినంత యూరియా సకాలంలో అందేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కాలంలో రైతులు ఏనాడు అసౌకర్యానికి గురి కాలేదని కాంగ్రెస్ పాలనలో రైతులు కన్నీరు పెడుతున్నారన్నారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఉన్నా ప్రయోజనం లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో మాట్లాడి ఒక్క యూరియా బస్తా తెప్పించే పరిస్థితి కూడా లేదన్నారు. అనంతరం దిందా వాగులో ప్రమాదవ శాత్తు జారిపడి మృతి చెందిన సుమన్ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కలెక్టర్ ప్రమాదాన్ని గుర్తించి సాయం చేయాలన్నారు. తునికాకు సేకరించి ఏడాది దాటినా ఇప్పటి వరకు బకాయిలు చెల్లించలేదని అందువల్ల ఈ ఏడాది ఎవరు కూడా తునికాకు సేకరణకు వెళ్లలేదన్నారు. అనంతరం కేతిని గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల తో కాసేపు ఆటలు ఆడి వారిని ఉత్సాహపరిచారు. బాగా చదివి ఉద్యోగాలు చేయాలని, రోజు వార్తా పత్రికలు చదవాలని సూచించారు. ఆయన వెంట నాయకులు శ్యాంరావు, లహంచు, మనోహర్, శ్రీనివాస్, షాకీర్ తదితరులు ఉన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**మందమర్రి, జూలై 20 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు విద్యతో పా టు క్రీడల్లో రాణించాలని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వజీర్ సు ల్తాన్ తెలిపారు. శనివారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ని ర్వహించిన చెస్ పోటీలకు ఆయన హాజరై మాట్లాడుతూ చెస్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక చెస్ పోటీలు నిర్వహించా మన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీల ను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చెస్ అభివృద్ధికి తమ అసోసియే షన్ కృషి చేస్తుందన్నారు. వేసవిలో ఉచిత చెస్ శిక్షణ శిబిరాలను కూడా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ ఈగ కనకయ్య, మధు, సతీష్, పీఈటీ కుమార్,రేణుక పాల్గొన్నారు. అండర్ 9లో అభిరానందన్, ఆరీఫ్, హేమంత్, అండర్ 11లో రితికేష్, తన్వి, అక్షయ్, మాన్వి, అండర్ 13లో అఖిల్, రిషివరుణ్, సాత్విత, నవ్య, అండర్ 15లో విశ్వస్రుజన్, కార్తీక, మహితలు గెలుపొందగా వీరికి బహు మతులు అందించారు.



## అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు

### ఎన్ఆర్ఆ ప్రవీణ్ కుమార్

**బెజ్జూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)** అడవి జంతువులను చంపడం, తినడం చట్టరీత్యా నేరమని, సిర్పూర్ ఎస్ఆర్డిఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం సిర్పూర్ రేంజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 13న సిర్పూర్ మండలం భూపాల పట్నం గ్రామానికి చెందిన జల్ల శ్రీను, నికోడి గణపతి ల వద్ద చుక్కల దుప్పి మాంసం ఉన్నట్లుగా సమాచారం అందుకున్న, సెక్షన్ ఆఫీసర్ ప్రసాదరావు, బీట్ ఆఫీసర్ రవిన విచారణ జరిపించిన పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుభూపాలపట్నం గ్రామానికి జిల్లా శ్రీనివాస్ పరారీలో ఉండగా మరో నిందితుడు నికోడి గణపతిని కోర్టులో హాజరుపరిచి, 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. కుక్కల దాడిలో, రోడ్డు ప్రమాదాల్లో వేరే ఇతర ఇతర కారణాల వల్ల అడవి జంతువులు మరణించినట్లయితే, స్థానిక అధికారులు సమాచారం అందించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇంద్రవెల్లి, జూలై 20 (ప్రభాత సమాచారం)** వర్షాకాల సమయంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించారు. ఈ మేరకు ఫీవర్ సర్వే, టీబీ, పీఎం జన్మన్ సర్వీస్, గురించి సిబ్బందితోఅడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పవర్ సురేష్ సిబ్బంది తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీకి సిద్ధం

**బెల్లంపల్లి, తజూలై 20 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని మంచిర్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ స్పష్టం చేశారు. శనివారం రోజు బెల్లంపల్లి పట్టణానికిసిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించిన సిపిఐ మండల నాయకులు బెల్లంపల్లిపట్టణపార్టీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బెల్లంపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించగా సమావేశానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోయేటువంటి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని,



అదేవిధంగా గత నెల జూన్ 21, 22 వ తేదీన జరిగిన జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి వివరించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి పాలిటెక్నిక్ కాలేజీని అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు అన్ని కోర్సులను అందుబాటులోకి తేవాలని నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని, బస్ డిపో ఏర్పాటు చేయాలని,పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, నూతన బొగ్గుగనులను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వద్ద నిర్మించి జిల్లాకు తాగునీరు సాగునీరు అందించాలని, ఖగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు.బెల్లంపల్లి రూరల్ ఉన్నటువంటి అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీరును ప్రతిరోజు ఇంటింటికి అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, మండల కార్యవర్గ సభ్యులు,గోమాస గంగారాం,సహదేవ్ రావు,బుడిమే వెంకటేష్, కందుల సుదర్శన్, మేకల తిరుపతి, కళాని భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల కట్టడికి కార్డన్ సెర్చ్ : సీఐ రమణ మూర్తి

**జన్నారం, జూలై 20 (ప్రభాత సమాచారం)** నేరాల కట్టడి కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి అన్నారు. రామగుండం సీపీ ఉత్తర్వుల మేంకు శాంతిభద్రతలు గంజాయి లకార్డన్ సెర్చ్ నే సరైన ధ్రువపత్రాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగిందని తెలిపారు. అలాగే ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 100 లీటర్ల గుడుంబా పానకంను ధ్వంసం చేసి సంబంధిత వ్యక్తులపైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా



లక్షెట్టి పేట సిఐ మాట్లాడుతూ కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. సైబర్ నేరాల మరియు గంజాయి గురించి అవగాహన కల్పిస్తూ వాటివల్ల జరిగే అనర్థాలను వివరించినట్లు తెలిపారు. గంజాయి గురించి సమాచారం తెలిస్తే పోలీసు అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల అన్ని సర్టిఫికెట్లను వెంట ఉంచుకోవాలన్నారు. పోలీసులు తనిఖీ నిర్వహించే సమయంలో ధ్రువపత్రాలు చూపించాలన్నారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్ప డితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామ న్నా రు. ఈ కార్యక్రమంలో జన్నారం పోలీస్, ఫారెస్ట్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకోండిలా..!

**ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్**

**మనం తీసుకునే ఆహారాల వల్లే శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంటాయి. మంచి కొవ్వు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందుతాయని.. చెడు కొలెస్ట్రాల్ వల్ల అర్థరైటిస్, గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆరోగ్యంగా ఉండాలంటే దీనిని తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం ఈ ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.**





ఓట్స్, చిరుధాన్యాలు, నట్స్, బార్లీని ఆహారంలో చేర్చుకొంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య దరి చేరదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే బెటా గ్లూకాన్ శరీరంలో పేరుకొన్న చెడు కొలెస్ట్రాల్‌ను పోగొడుతుందని వెల్లడిస్తున్నారు. ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తో చేసే పదార్థాలను పండ్ల ముక్కలతో కలిపి తీసుకొంటే మంచిదని సూచిస్తున్నారు. అలాగే ప్రొటీన్లు, పీచు పుష్కలంగా ఉండే బీన్స్, బఠాణీలు, రాజ్మాతో చేసే వంటకాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయని వివరిస్తున్నారు. హృద్రోగానికి కారణమయ్యే కొలెస్ట్రాల్‌గా మారే చెడు కొవ్వును తగ్గిస్తాయని అంటున్నారు. ఇంకా పీచు, ఖనిజలవణాలు పుష్కలంగా ఉండే గింజ ధాన్యాలు, శనగలు, బాదం, వేరుశనగ, అక్రోట్లు రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలని తెలిపారు. వీటితో శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అందుతుందని పేర్కొన్నారు.

**పండ్లు :** యాపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలతోపాటు అవకాడో, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో మెండుగా ఉండే పెక్టిన్.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తెలిపారు. ఇంకా సోయా పాలను అల్పాహారంతో కలిపి తీసుకొంటే ఈ సమస్యకు దూరంగా ఉండొచ్చని వెల్లడిస్తున్నారు. బ్లూబెర్రీస్, అరటి, స్ట్రాబెర్రీస్‌లోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని కొవ్వును పెరగకుండా సమన్వయం చేస్తాయని వివరిస్తున్నారు. ఇందులో

**వెల్లుల్లి :**



ఇందులో ఉండే అల్లిసిన్ అనే రసాయనం చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా నియంత్రిస్తుందని అంటున్నారు. ఇంకా శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వును ఇది కరిగిస్తుందని.. ఫలితంగా హృద్రోగాలకూ దూరంగా ఉండొచ్చని చెబుతున్నారు. రోజూ పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి మింగితే ఎన్నో ప్రయోజనాలు అందుతాయని వెల్లడిస్తున్నారు.

"తాజా పండ్లు, కూరగాయలు, ఓట్స్ లో పీచు అధికంగా ఉంటుంది. ఇవి ఆహారం ద్వారా వెళ్లే కొవ్వు శరీరంలోకి చేరి పేరుకు పోకుండా ఉంటుంది. సోయాలో ఉండే గుణాలు చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి. పప్పులు, చిక్కుళ్లు తీసుకోవడం ద్వారా నీటిలో కరిగే పీచును ఎక్కువగా పొందవచ్చు. ఇది రక్తంలో కొవ్వును బయటకు తీసుకువచ్చేలా చేస్తుంది."

– డాక్టర్ మధులిక ఆరుట్ల, పోషకాహార నిపుణులు

పీచుతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ



ఇన్ఫ్లమెటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రక్తసరఫరాను మెరుగ్గా ఉంచుతాయని చెబుతున్నారు. ఫలితంగా కొలెస్ట్రాల్ పేరుకోకుండా కాపాడి హృద్రోగాలు, బ్రెయిన్ స్ట్రోక్స్ రాకుండా పరిరక్షిస్తాయని వెల్లడిస్తున్నారు.

**చేపలు :** చేపల్లో పుష్కలంగా ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలో గడ్డలు ఏర్పడకుండా చేయడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తాయని తెలిపారు. అందుకే వారానికి కనీసం రెండు లేదా మూడుసార్లు చేపలు తినాలని సూచిస్తున్నారు. ఇంకా కనోలా నూనె, అవిసెగింజలు, వాల్‌నట్స్ వంటివీ చెడు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వని అంటున్నారు. దీంతో పాటు వంటల్లో వెజిటబుల్ ఆయిల్స్ వినియోగం మంచిదని వివరిస్తున్నారు.



# కాసిపేట 2 గనిపై టిబిజికెఎస్ బాయిబాట

**మందమర్రి, జూలై 20 (ప్రభాత సమాచారం)**

ఏరియాలోని కాసిపెట 2 గనిపై టిబిజికెఎస్ ఆధ్వర్యంలో బాయి బాట కార్యక్రమం నిర్వహించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శనివారం గనిపై నిర్వహించిన కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ మాట్లాడారు. టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలా పాలను ఉధృతం చేసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతుందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని, సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు అనేక రూపాల్లో ఒత్తిడి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో సింగరేణితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందన్నారు.





## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇచ్చోడ, జూలై 20 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రముత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 61 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. 21 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయేరియా, చికెన్ గునియాలాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, ఎం ఓ, ప్రశాంత్ ఎం ఎల్ ఎచ్ పీ, రాజుభాయియా పీఎచ్ఎన్, రాథోడ్ కైలాష్, సుభాష్, పరమేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన చిన్నారులు



**ఖానాపూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పలు పాఠశాలల్లో ముందస్తు బోనాల పండుగను ఒక జాతరల నిర్వహిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకొని పోచమ్మ గుడి దగ్గరికి వెళ్తున్నారు. బోనాల వెంబడి విద్యార్థిని విద్యార్థులు వివిధ అలంకరణలతో నృత్యాలు చేస్తూ వెళ్తున్నారు. కొందరు విద్యార్థులు పోతురాజు వేషం ధరించి, వారి విన్యాసాలతో ప్రజలను మంత్రముగ్ధులను చేస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక పాఠశాల విద్యార్థులు బోనాల పండుగను నిర్వహించడంతో ఖానాపూర్ పట్టణంలో ప్రతిరోజు పండుగ వాతావరణం నెలకొంటుంది. రాబోవు తరాలకు సంస్కృతి సంప్రదాయాలను నేర్పడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## దాతల సహకారంతో సైకిళ్ళ పంపిణీ

**ఖానాపూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

దాతల సహకారంతో ఆరుగురు విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసినట్లు జడ్.పి.హెచ్.ఎస్ బీర్నంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఎల్.వి ప్రసాద్ తెలిపినారు. తుమ్మ గూడెం, ఇప్పమాడ, కుసుంపూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో, ఆ గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల సమస్యను దాతలు కమ్మల ప్రకాష్, సాగి చంద్రహాస్ రావ్, గుండేటి గణేష్ ల దృష్టికి తీసుకువెళ్లినామని అన్నారు. వారు వెంటనే స్పందించి విద్యార్థులకు సైకిల్లను పంపించినారని తెలిపినారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## కాసిపేట గురుకులంలో వైభవంగా బోనాల పండుగ వేడుకలు



**బెల్లంపల్లి, జూలై 20 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నది. డప్పు చప్పుల్లతో బోనాలను అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. బోనాల ఊరేగింపుగా అమ్మవారి వద్దకు వెళ్లారు. ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలను జరుపుకోవడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యాబోధన



**ఇచ్చోడ, జూలై 20 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఇచ్చోడా గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారు. శనివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఇచ్చోడ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలనువారుసందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పేరు మల్ల నారాయణ మరియు ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ లు మాట్లాడుతూ ఈ డిగ్రీ కళాశాలలో అపారమైన అనుభవజ్ఞులైన లెక్చరర్లు ఉన్నారని కళాశాలకు ప్రశాంతమైన వాతావరణం ఉన్నదని స్కాలర్షిప్ సౌకర్యం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ కూడా ఉందన్నారు. కళాశాలలో బిఎ, బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) బీఎస్సీ లైఫ్ సైన్సెస్ (బిజెడ్‌సి, బిజెడ్‌సిఎస్) బిఎస్సి ఫిజికల్ సైన్సెస్(ఎంపీసీ, ఎంపీసీఎస్) కోర్సులు ఉన్నందున బోథ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడానికి మరొక్కసారి ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఫోర్త్ ఫేస్ ఉన్నందున సుదూర గ్రామాల విద్యార్థినీ విద్యార్థులకు మంచి సదవకాశం కలిగినందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ అధిక సంఖ్యలో పొంది విద్యార్థులు వినియోగించుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సలహా సభ్య లు అబ్దుల్ గఫార్, పొనకంటి ఆశన్న, పిల్లి నరేష్, పెరుమాండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ బంద్‌కు పిలుపునిచ్చిన ఆదివాసీ సంఘాలు



**ఇచ్చోడ, జూలై 20 (ప్రభాత సమాచారం)**

జీవో 49 రద్దు కోసం ఈ నెల 21సోమవారంన ఇచ్చోడ మండలంలోని వర్తక,వాణిజ్య సముదాయాలు, దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలి అని ఆదివాసీ బిర్ధ్ గోండ్ తోటి (పీవిటిజి) జిల్లా సంఘం అధ్యక్షులు నైతం శేఖర్ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఆదివాసీ హక్కులను, చట్టాలను ఉల్లంఘించి వ్యతిరేకంగా జారీ చేసిన జీవో49కు గట్టిగా వ్యతిరేకిస్తున్నాము. ఈ జీవో వల్ల మా వన జీవన హక్కులు, సంప్రదాయ జీవన విధానాలు, భూమి హక్కులు మరియు పూర్వీకుల ఆక్రమిత అడవులపై మాకు ఉన్న హక్కులు ప్రమాదంలో పడుతున్నాయి. ఈ జీవో ఆదివాసీ హక్కులకు విరుద్ధంగా ఉన్నందున, మేము దీన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. దీని నిరసనగా మేము శాంతియుతంగా బంధు ప్రకటిస్తునం. హక్కుల కోసం చేస్తున్న ఒక న్యాయమైన పోరాటం కాబట్టి అందరూ ఈ బంద్ కు సహకరించవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ బిర్ధ్ గోండ్ తోటి సంఘం జిల్లా అధ్యక్షులు నైతం శేఖర్,రాయ్ సెంటర్ సలహా దారులు కత్లె విఠల్,ఆదివాసీ బిర్ధ్ గోండ్ తోటి సంఘం రాష్ట్ర కార్యదర్శి చహ్కటి పవన్ కుమార్,సెడ్మకి సురేందర్, గంగాదర్, గంగాదేవి పాల్గొన్నారు.



## బోనాల పండుగకు ఎస్పీకి ఆహ్వానం

**నిర్మల్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోనీ మహాలక్ష్మి ఆలయంలో ఆదివారం జరిగే బోనాలకు జిల్లా ఎస్పీ జానకి షర్మిలను ఆలయ చైర్మన్ కొడకల శ్రీకాంత్ శనివారం కలిసి ఆహ్వానించారు. అలాగే మేడిపల్లి నుండి వచ్చే ఊరేగింపుకు భద్రతను ఇవ్వాలని కోరారు. ఆలయ ఆవరణలో కూడా కట్టుదిట్టమైన భద్రతను ఇచ్చి ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలని కోరారు. ఈయన వెంట బోయవాడ కౌన్సిలర్ చైతన్య, బంగల్ పెట్ యూత్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్, సభ్యులు రామ్ రాజ్, ఆడప శ్రీకాంత్ ఉన్నారు.

## ఇచ్చోడ బోనాల సంబరాలు



**ఇచ్చోడ, జూలై 20 (ప్రభాత సమాచారం)**

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని ఫస్ట్ స్టెప్ పాఠశాలలోని విద్యార్థులు బోనాల సంబరాలను అహల్లాదకర వాతావరణంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు విచిత్ర వేషధారణలతో నృత్యాలు చేస్తూ ఆహుతులను ఆనందింప చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం ప్రతి పండుగలకు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల యజమాన్య సిబ్బంది తెలిపారు. చిన్నారులు బోనాల వేషధారణలతో నృత్యాలు చేస్తూ అందర్నీ రంజింప చేశారు.

## మొక్కలతోనే మానవాళి మనుగడ

**బెజ్జూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)**

మొక్కలతోనే మానవాళి మనుగడ ఉంటుందని తహసీల్దార్ రామ్మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం వన మహొత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాల న్నారు. భవిష్యత్ తరాలకు మొక్కల వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఎంపీడీవో ప్రవీ ణ్‌కుమార్, ఎంఈవో సునీత, ఏపీవో రాజన్న పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ హెల్త్ కార్డులు తీసుకోవాలి

జన్నారం, జూలై 20 (ప్రభాత సమాచారం)
ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ హెల్త్ కార్డులను తీసుకోవాలని బంజారా సేవా సంఘం యూత్ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాస్ కోరారు. శనివారం జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ప్రజలకు భారత్ ఆయుష్మాన్ కార్డులపై అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులతో దేశవ్యాప్తంగా వైద్య చికిత్సలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సత్యన్న, సాగర్, సురేష్, రాకేష్, రాజు, వేల్పుల యేసు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి



బెజ్జూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)
ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని తహసీల్దార్ రామ్మోహన్‌రావు అన్నారు. మండలంలోని కుంటలమానేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్య అందినప్పుడే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

కుంటాల, జూలై 20 (ప్రభాత సమాచారం)



అప్పుల బాధతో మనస్థాపం చెంది రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుంటాల మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన రాజారాం గజేందర్ (49) కూలీ పనులు చేస్తూ జీవనం గడిపేవాడు. కాగా, గత మూడు సంవత్సరాల నుండి ఒకరి దగ్గర తొమ్మిది ఎకరాలు, ఇంకొకరి దగ్గర రెండు ఎకరాలు కౌలుకు తీసు కొని వ్యవసాయం చేస్తున్నాడు. రెండేళ్లుగా సరైన దిగు బడి రాక, పంట పెట్టుబడికి ఖర్చులు పెరిగి 4 లక్షల వరకు అప్పు అయింది. ఆ బాధతో మనస్థాపం చెంది శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో చేనులోకి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి .. గ్రామ శివా రులోని ఓ చెట్టు ఎక్కి తాడుతో ఉరి వేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత గ్రామస్తులు చెట్టుపై వేలాడుతున్న మనిషిని గుర్తుపట్టి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం శవాన్ని పోస్టు మార్టం కోసం భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జీవన్ రావు తెలిపారు.

# మొబైల్ పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయాలి

### 109 మందికి తిరిగి మొబైల్ లను అందజేసిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




ఆదిలాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)
మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లాలో ఇటీవల మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 109 మందికి తిరిగి వారి ఫోన్లను అందించారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ పాల్గొని బాధితులకు ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గత 20 రోజుల వ్యవధిలో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్న, దొంగలించబడిన 109 మొబైల్ ఫోన్‌లను తిరిగి రాబట్టినట్లు పేర్కొన్నారు. ఇకపై సెల్ ఫోన్‌కు సంబంధించిన పత్రాలు, బాక్సులు లేకుండా దుకాణాదారులు వాటిని ఖరీదు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 900 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందించామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ జీవన్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ ఇంద్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలి

చెన్నూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)
కోటపల్లి మండలంలోని సర్వాయి పేట గ్రామ రైతులు 72 ఏళ్లుగా సాగు చేస్తున్న భూములకు వెంటనే ప్రభు త్వం పట్టాలు ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం చెన్నూరులోని బీజేపీ కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1952 నుంచి 1974 వరకు పట్టా లో పల ఉన్న సుమారు 15 మంది పట్టాదారుల వారసులు 240 ఎకరాల భూమిని ఏళ్లుగా అనుభవిస్తున్నారని కానీ అప్పటి మక్తదారులు కొందరు రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని 1972లో కొంత మంది పట్టా భూమిని ప్రభుత్వ భూమిగా చూపిస్తూ పట్టాలు మార్పిడి చేయించు కున్నారన్నారు. కానీ ఏనాడు కూడా ఆ పట్టాదారులు భూమి అనుభవించ డం కానీ దున్నడం కానీ చేయలేదన్నారు. వెంటనే మోకా సర్వే చేయించి 1952 నాటి పట్టాదారుల వారసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, పున్నంచంద్ పాల్గొన్నారు.





## నాణ్యమైన పాలు సరఫరా చేయాలి

ఆసిఫాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో గల విజయ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ నుంచి నాణ్యమైన పాలను సరఫరా చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని విజయ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌ను శనివారం సందర్శించారు. యూనిట్‌లో బల్క్ మిల్క్, కూలింగ్ యంత్రాలను, పాలను శుద్ధి చేసే యంత్రాలను పరిశీలించి పాలు సేకరించడం, సరఫరా చేస్తున్న వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పాడి పరిశ్రమ, సహకార సమాఖ్య విజయ పాల డెయిరీ ఆధ్వర్యంలో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు పాలు సరఫరా అవుతున్నాయని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యమైన పాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే పాలు పూర్తి పోషకాలతో నాణ్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ నవీన్, సరఫరాదారులు నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




మంచిర్యాల, జూలై 20 (ప్రభాత సమాచారం)
కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయు) నా యకులు డిమాండ్ చేశారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందించారు. అంతకు ముందు ప్రధాన రహదారి నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చారు. ప్రధాన ద్వారం ఎదుట ధర్నా, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్న కార్మికులతో వె ట్టి చాకిరి చేయిస్తున్నరని ఆరోపించారు. కనీస వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కుటుంబాల పోషణకు క నీస వేతనం అవసరమన్నారు. సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు దాసరి రాజేశ్వరి, ఎండి రఫియా మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. ఏడు నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు, మూడు నెలల మెనూ బిల్లులు ఇతర బిల్లులు చెల్లించకుం డా పెండింగ్ పెట్టారన్నారు. నానా ఇబ్బందులు పడుతూ ప్రతి రో జు మధ్యాహ్న భోజనం పెట్టుతున్నమన్నారు. సమస్యలను పరిష్క రించి కొత్త మెనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలంటున్న మెనూ చార్జీలను పెంచడంలేదన్నారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ఉ పాధ్యక్షులు గోమాస ప్రకాష్, నాయకులు దూలం శ్రీనివాస్, దాగం రాజారాం, సీపీఎం నాయకులు సంకె రవి, మధ్యాహ్న భోజన కార్మి కులు మానస, వెంకటవ్వ, లత, సునిత, లక్ష్మి, పోసక్క, రబియా, మల్లిశ్వరి పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రధాన కార్యదర్శిగా అన్సార్ పాష

సోన్, జూలై 20 (ప్రభాత సమాచారం)
సోన్ మండలం న్యూ వెల్మల్, బొప్పారంకు చెందిన శేక్ అన్సర్ పాషాను జాతీయ మానవ హక్కుల కమిటీ నిర్మల్ మండల జనరల్ సెక్రటరీగా నియమించినట్లు కమిటీ అధికారికంగా ప్రకటించింది. జాతీయ మానవ హక్కుల కమిటీ నైతిక విలువలను, మానవ హక్కులను పరిరక్షిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో జరుగుతున్న అవకతవకలపై చట్టాల ఆధారంగా పోరాడుతుందన్నారు. న్యాయ, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)
అదిలాబాద్ జిల్లాలోని నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ శాంతినగర్ ఆదిలాబాద్ నందు ఉర్దూ మీడియంలో బోటనీ1, జువాలజీ1, కెమిస్ట్రీ 1, ఇంగ్లీషులో 2, కంప్యూటర్ సైన్స్ లో2, హిందీలో 2, ఉర్దూలో 1, జువాలజీ లో 3, పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లో ఒక పోస్టు, కంప్యూటర్ అప్లికేషన్‌లో ఒక పోస్టు, మ్యాథమెటిక్స్ లో ఒక పోస్ట్ ఖాళీగా ఉన్నాయి. ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ మూడు పోస్టులు, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ లో మూడు పోస్టులు, ఎకనామిక్స్ 3, ఇంగ్లీషులో నాలుగు, హిందీలో ఒకటి, హిస్టరీ రెండు, మ్యాథమెటిక్స్ రెండు, ఫిజిక్స్ రెండు, పొలిటికల్ సైన్స్ మూడు, తెలుగు నాలుగు, జువాలజీ రెండు మొత్తం 29 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆదిలాబాద్ కళాశాలలో అరబిక్ 1, తెలుగు ఒకటి, హిందీ ఒకటి, ఇంగ్లీష్ ఒకటి, హిస్టరీ రెండు, పొలిటికల్ సైన్స్ రెండు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఒకటి, కామర్స్ 2, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ రెండు, ఎకనామిక్స్ ఉర్దూ ఒకటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధ్యాపక పోస్టులకు డెమోలు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆదిలాబాద్ కళాశాల డెమో జూలై 23న, ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల డెమో జూలై 24న, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ మరియు ఇచ్చోడ ప్రభుత్వడిగ్రీ కళాశాల డెమో జూలై 25న జరుగు తాయి. అభ్యర్థుల డెమోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్‌లో జరుగుతాయన్నారు. వివరాలకు ఆయా కళాశాలల ప్రిన్సిపల్‌లను సంప్రదించాలన్నారు.

# రెడ్ ఫ్రాక్‌లో ప్రగ్య



## 'హరి హర వీరమల్లు' టికెట్ ధరలు పెంపు

స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'హరి హర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. అయితే ఈ మూవీ జులై 24వ తేదీన పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ క్రమంలో టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సినిమా రిలీజైన మొదటి రెండు వారాలు రేట్లు పెంచడానికి అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాత ప్రభుత్వాన్ని కోరారు. అయితే సినిమా రిలీజ్ అయిన మొదటి 10 రోజులు మాత్రమే రేట్లు పెంచడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై రూ.100 (లోయర్ క్లాస్) రూ.150 (అప్పర్ క్లాస్) పెంచుకునే అవకాశం కల్పించింది. ఇక మల్టీప్లెక్స్‌లో రూ.200 వరకు పెంచేందుకు అనుమతి ఇచ్చింది.ఇదెలా ఉండగా తెలంగాణలో టికెట్ ధరలను పెంచాలని నిర్మాత ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. అలాగే ఈ సినిమాపై బెనిఫిట్ షోలు కూడా వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 4గంటల షోతో పాటు, విడుదలకు ఒకరోజు ముందు జులై 23న రాత్రి 9.30గంటలకు కూడా పెయిడ్ ప్రీమియర్స్ వేసే అవకాశం ఉందని సమాచారం.



## దుమ్మురేపిన ప్రభాస్, సమంత..

దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమలోని ప్రముఖ నటీనటులపై ప్రతినెల సర్వే నిర్వహించే ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్(Ormax Stars India Loves) తాజాగా జూన్ 2025 నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ స్టార్స్ జాబితాను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అన్ని భాషల్లోని స్టార్స్‌కి సంబంధించిన ఈ లిస్ట్‌లో టాలీవుడ్ స్టార్స్ మరోసారి దుమ్ము రేపారు. ముఖ్యంగా రెబల్ స్టార్ ప్రభాస్, స్టార్ హీరోయిన్ సమంత ఈ జాబితాలో టాప్ స్థానాలు దక్కించుకోవడం విశేషం. పాన్ ఇండియా రేంజ్‌లో ప్రభాస్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని ఈ తాజా ర్యాంకింగ్స్ మరోసారి రుజువు చేశాయి. జూన్ నెలలో మోస్ట్ పాపులర్ మేల్ సెలబ్రిటీగా ప్రభాస్ తిరుగులేని స్థానం దక్కించుకున్నాడు. ప్రభాస్ తరువాత స్థానాన్ని తమిళ స్టార్ దళపతి విజయ్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ఆయన సినిమాలు తమిళంతో పాటు తెలుగులో కూడా మంచి మార్కెట్‌ను సంపాదిస్తున్నాయి. మూడో స్థానం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు దక్కింది. 'పుష్ప' సిరీస్‌తో ఆయన క్రేజ్ గ్లోబల్ లెవెల్‌కి చేరిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంలో నిలవగా, తమిళ మాస్ హీరో అజిత్ కుమార్ ఐదో ప్లేస్‌ను దక్కించుకున్నారు. తదుపరి స్థానాల్లో తెలుగు స్టార్స్ చోటు దక్కించుకున్నారు. మహేశ్ బాబు 6వ స్థానంలో, జూనియర్ ఎన్టీఆర్ 7వ స్థానంలో నిలిచారు. వీరి తర్వాత రామ్ చరణ్ 8వ స్థానంలో, బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ 9వ స్థానంలో, నేచురల్ స్టార్ నాని 10వ స్థానం సాధించారు. ఫిమేల్ కేటగిరీలో మాత్రం సమంత అగ్రస్థానాన్ని దక్కించుకుంటూ మరోసారి తన స్థాయిని నిరూపించుకుంది. ఎన్నో విమర్శలు, వ్యక్తిగత సమస్యల నడుమ కూడా సమంత కెరీర్‌పై చూపిస్తున్న పట్టుదల ఆమె క్రేజ్‌కు నిదర్శనం. ఆమె తర్వాతి స్థానం బాలీవుడ్ స్టార్ అలియా భట్‌కు దక్కింది. మూడో ప్లేస్‌లో దీపిక పదుకొణె ఉండగా, నాలుగో స్థానాన్ని సీనియర్ బ్యూటీ త్రిష కైవసం చేసుకుంది. ఐదో స్థానంలో కాజల్ అగర్వాల్ నిలిచింది.ఆ తరువాత స్థానం వరుసగా సాయిపల్లవి (6), నయనతార (7), రష్మిక మందన్న (8), కీర్తి సురేష్ (9), తమన్నా (10)లకు దక్కాయి. మొత్తం మీద టాలీవుడ్ స్టార్ హీరోయిన్లు ఈ లిస్ట్‌లో ఎక్కువగా చోటు దక్కించుకోవడం గమనార్హం.



అందం ఉంది .. వేడి ఉంది.. క్రీగంటి చూపులతో కల్లోలం సృష్టించగలదు.. వలపు బాణాలు విసిరి కుర్రకారును స్పెల్ బౌండ్ చేయగలదు. అందుకే జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రగ్య జైశ్వాల్ తెలుగు చిత్రసీమలో వరుసగా అవకాశాల్ని అందుకుంటోంది. `అఖండ` లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన ప్రగ్య, ఇప్పుడు ఎన్బీకే సరసన `అఖండ 2`లోను అవకాశం అందుకుంది. మరోవైపు `టైసన్ నాయుడు` అనే చిత్రంలోను కథానాయికగా నటిస్తోంది. ఒకేసారి టాలీవుడ్ లో క్రేజీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అదే సమయంలో ప్రగ్య తన అభిమానులకు సోషల్ మీడియాల్లో నిరంతరం టచ్ లో ఉంది. ఈ వేదికపై వరుస ఫోటోషూట్లతో వేడి పెంచుతోంది. తాజాగా ఈ ముంబై బ్యూటీ రెడ్ హాట్ లుక్ లో ప్రత్యక్షమైంది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో స్టన్నింగ్ ఫోజులతో గుబులు రేపింది. ప్రగ్య టోన్డ్ బాడీ .. థై థండర్ సొగసులు యూత్ కి స్పెషల్ ట్రీట్. స్టూడియో సెటప్ లో ఫోటోషూట్ ప్రగ్యను మరో స్థాయిలో ఎలివేట్ చేసింది. ముఖ్యంగా ఈ భామ టోన్డ్ బాడీ మెరుపులు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ప్రగ్య ఇటీవల ముంబైలో తన బెస్ట్ ఫ్రెండ్స్ లక్ష్మి మంచు, రకుల్ ప్రీత్ లతో ఎక్కువగా షికార్లు చేస్తూ కనిపిస్తోందతి. ఆ ముగ్గురూ కలిస్తే రచ్చ రచ్చే. ఇంతకుముందు బీచ్ వెకేషన్ లో బోట్ షికార్ చేస్తున్న ఫోటోగ్రాఫ్స్ వైరల్ అయ్యాయి. బికినీ బీచ్ సెలబ్రేషన్, రెస్టారెంట్ పార్టీ, పబ్ లైఫ్.. కాదేదీ జాలీ లైఫ్ కనర్హం.



- ఆకట్టుకుంటున్న పోతరాజుల నృత్యాలు
- గ్రామదేవతలకు బోనాల ఊరేగింపు
- తెలంగాణ సంస్కృతికి దర్పణం
- ఆషాఢ మాసంలో ఆధ్యాత్మిక సందడి





# బోనం వైభవం

**బోనం...** అంచలంచెల నమ్మకం...స్వచ్ఛమైన భక్తికి ప్రతిరూపం వెల్లివెరిసే అధ్యాత్మికతకు చిరునామా. అంతా మంచే జరగాలని కోటి మొక్కులతో మనస్ఫూర్తిగా సమర్పించే రూపం... సనాతన ఆచరణానికి నిదర్శనం. ఊపు ఇచ్చే పోతరాజుల నృత్యాలు, విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, మేళతాళాలు, బాజాభంజత్రీలు, శివసత్తుల సిగాలు, అచ్చ తెలుగు వస్త్రధారణలో మహిళలు కన్నుల పండువగా సాగే ఊరేగింపు ఆషాఢ మాసంలో జరిగే అధ్యాత్మిక సందడి తెలంగాణ సాంస్కృతికి దర్పణం పడుతుంది. ఆషాఢమాసం సందర్భంగా ఉమ్మడి జిల్లాలో బోనాల సందడి మొదలైంది. ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించే సంప్రదాయం కొనసాగుతూనే ఉంది. కులమతాలకు అతీతంగా హిందువులు ఆషాఢమాసంలో వర్షాలు కురిసి పంటలు పండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేడుకుంటూ బోనాల ఊరేగింపును కొనసాగిస్తున్నారు.



## అమ్మవారి ఆలయాల్లో..

తెలంగాణ సాంస్కృతిలో దేవి అమ్మవారి ఉత్సవాల్లో బోనాల పండగ ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రతి ఆషాడ బహుళ విధియ రోజుల్లో ఈ పండగను నిర్వహిస్తారు. శక్తి స్వరూపిని అయిన అమ్మ వారిని కాళిమాత, దుర్గమాత, ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, కనకదుర్గమ్మ రూపాల్లో కొలుస్తారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆలయాలకు ఊరేగింపుగా బోనాలను తీసుకువెళ్లుతారు. అమ్మవారికి తైలాభి షేకం చేయిస్తారు. కుంకుమ, పసుపు, నిమ్మకాయలతో దేవతామూర్తిని ప్రత్యేకంగా అలంకరిస్తారు.



## రాష్ట్ర పండుగగా బోనాలు

ఆషాడమాసంలో వచ్చే బోనాల పండగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. దీంతో తెలంగాణలోని పది జిల్లాలో బోనాల పండగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బోనాల పండగను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల తెలంగాణవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో ఆపటు గ్రామీణ ప్రాంతాల్లో ఆషాడబోనాల సందడి మొదలైంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎల్లమ్మ ఆయాల్లో ఇప్పటికే బోనాల పండుగ ముగిసింది. నేడు జిల్లా వ్యాప్తంగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ, మారెమ్మ ఆలయాల్లో బోనాలు సమర్పించనున్నారు.

## లోక కల్యాణార్థం..

దేవిని తల్లిగారింటికి తీసుకువచ్చి, అత్యంత ప్రీతితో ఆమెకు నచ్చే భోజన ఫలహారాలను నైవేద్యంగా సమర్పించుకుంటారు. ఒడిబియ్యం పోసి, సారె నింపి సృప్తిపరచి మళ్లీ అత్తవారింటికి సాగనంపడంతో బోనాల ఉత్సవం ముగుస్తుంది.. ఆషాడ బహుళ విధియ బోనాలను నిర్వహిస్తారు. లోక కల్యాణార్థం అమ్మవారిని ఆలయాల్లో శక్తి స్వరూపిని అయిన తల్లిని ఆవహణం చేస్తారు. ఇది పాత సంప్రదాయమే. ఇటీవల పల్లెలోను వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆషాడమాసంలో వచ్చే ప్రతి ఆదివారం రోజు గ్రామ దేవతలకు బోనాలను ఊరేగిస్తూ తెలంగాణ సాంస్కృతిని చాటి చెబుతారు.

## ప్రత్యేక నైవేద్యం..



ఉత్సవాల్లో అత్యంత కీలకమైనది బోనం... ఇది భోజనం అన్న పదానికి రూపతరంగా వచ్చింద ని పండితులు చెబుతారు. మట్టి గాని, ఇత్తడి, రాగి మిశ్రమ లోహాలతో రూపొందించిన పాత్రకు సున్నం, జాజు, పసుపు, కుం కుమాలతో బొట్లు పెడతారు. వేప కొమ్మలతో సుగంధ ద్రవ్యా లతో అలంకరిస్తారు. అమ్మవా రికి అత్యంత ఇష్టమైన పదార్థలతో రూపొందించిన పరమా నాన్ని నైవేథ్యంగా ఉంచుతారు. అమ్మవారిని ఆవాహం చేసి మహిళలు నెత్తిన మోస్తూ వీధుల్లో తిరుగుతారు. తమకు అంతా మంచి జరగాలని, వర్షాలు కురసి గ్రామసీమలు పాడి పంటలతో కళకళలాడాలని కోరుకుంటారు. బోనాన్ని నైవేథ్యంగా సమర్పిస్తారు. దానిని ప్రసాదంగా అరగిస్తారు.

## ఆదివాసీ పేద ఎమ్మెల్యే ఎదుగుదలను చూసి

# ఓర్వలేకనే అభాసుపాలు చేసే కుట్ర





■ బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు ■ వెడ్మ ఫౌండేషన్‌కు డిజిటల్ మైక్రోఫైనాన్స్‌కు ఎటువంటి సంబంధం లేదు
■ మైక్రోఫైనాన్స్ చైర్మన్ కుటిల మానసత్త్వాన్ని గమనించి నాలుగు నెలల క్రితమే అతన్ని వెళ్లగొట్టా.. తనవద్దకు రావద్దని హెచ్చరించా
■ మైక్రోఫైనాన్స్ కార్యాలయ ప్రారంభోత్సవానికి నేను దూరంగా ఉన్నా ■ ప్రారంభోత్సవానికి వెళ్ళింది బీజేపీ, బీఆర్ఎస్ నాయకులే
■ డిజిటల్ మైక్రోఫైనాన్స్ చైర్మన్‌తో చేతులు కలిపి సన్మానాలు చేయించుకొన్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను సోషల్ మీడియాలో ఎందుకు ప్రశ్నించరు..?
■ మైక్రోఫైనాన్స్ యాజమాన్యంతో తనకు సంబంధం లేకున్నా పని గట్టుకొని తనపై అసత్య ప్రచారం ■ అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై పరువు నష్టం దావా వేస్తా
■ యువకులు మోసగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలి ■ ఆదిలాబాద్‌లో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రెస్ మీట్

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆదివాసీ పేద ఎమ్మెల్యే అయిన తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తనను అభాసుపాలు చేసి రాజకీయంగా అణగదొక్కకెందుకు కుట్ర జరుగు తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆవేదన వ్యక్తం చేసారు. డిజిటల్ మైక్రోఫైనాన్స్ చైర్మన్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి డబ్బులు దండుకొని ఫరారైన అంశం లో వెడ్మ ఫౌండేషన్‌పై ప్రతిపక్ష పార్టీల వారు, సామాజిక మాధ్యమాలు నిర్వహించే వారు అసత్యపు ప్రచారం చేస్తు ఎమ్మెల్యే పేరును, వెడ్మ ఫౌండేషన్ పేరును అబాసూపాలు చేస్తున్న విషయాలపై ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ స్పందించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన వివరణ ఇచ్చారు. వెడ్మ ఫౌండేషన్‌కు డిజిటల్ మైక్రోఫైనాన్స్‌కు ఎటువంటి సంబంధం లేదని, బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు తనను బద్నాం చేయడానికి కుట్ర పన్నుతున్నారని అన్నారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కుటిల తత్వాన్ని గమనించి నాలుగు నెలల క్రితమే అతన్ని వెళ్లగొట్టానని తనవద్దకు రావద్దని హెచ్చరించానని ఆయన తెలిపారు. ఆదిలాబాద్, ఉట్నూర్ లలో మైక్రోఫైనాన్స్ కార్యాలయాల ప్రారంభోత్సవానికి తాను వెళ్లలేదని, ఆ కార్యక్రమాలకు దూరంగా ఉన్నానని పేర్కొన్నారు. వాస్తవానికి ప్రారంభోత్సవానికి వెళ్ళింది బీజేపీ, బిఆర్ఎస్ నాయకులే నని ఆయన స్పష్టం చేస్తు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన నాయకుల వీడియో ను ఆయన విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. డిజిటల్ మైక్రోఫైనాన్స్ చైర్మన్‌తో చేతులు కలిపి సన్మానాలు చేయించుకొన్న బీజేపీ, బిఆర్ఎస్ నాయకులను సోషల్ మీడియాలో ఎందుకు ప్రశ్నించడం లేదని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రశ్నించారు. మైక్రో ఫైనాన్స్ యాజమాన్యంతో తనకు ఎలాంటి సంబంధం లేకున్నా పని గట్టుకొని తనపై అసత్య ప్రచారం చేస్తు బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆయన అన్నారు. తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. పలు మీడియా ఛానెల్‌లు, యూట్యూబ్ చానళ్ళు డిజిటల్ మైక్రోఫైనాన్స్‌కు వెడ్మ ఫౌండేషన్‌కు సంబంధం ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆ మీడియా ఛానెల్‌లపై పరువు నష్టం దావా వేస్తామని తెలిపారు. పేదలకు సేవ చేయాలనే దృక్పథంతో వెడ్మ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఓ ప్రజాప్రతినిధి అయిన నా వద్ద అందరూ కలవడానికి వస్తారని, ఫోటోలు దిగుతారని ఆ ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేసుకుంటారని వారు ఏదైనా తప్పుడు పని చేస్తే బాధ్యత వహిస్తామా అని ప్రశ్నించారు. బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు పని గట్టుకొని తనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించబోమన్నారు. దమ్ముంటే అభివృద్ధి విషయంలో పోటీ పడాలని, ఎవరు తప్పు చేసిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, ఉట్నూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్, మాజీ సర్పంచ్ తిరుపతి, సయ్యద్ ఇసాక్ వెడ్మ ఫౌండేషన్ ప్రతినిధులు సయ్యద్ కరీం, ప్రభాకర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పార్టీ పదాధికారులకు బీజేపీ జిల్లా ఇన్‌చార్జీ అల్జాపూర్ శ్రీనివాస్ పిలుపు




ఆదిలాబాద్, జూలై 20 (ప్రభాత సమాచారం)

త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ఓ సైనికుల్లా పని చేయాలని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఆదిలాబాద్ జిల్లా పార్టీ ఇన్చార్జి అల్జాపూర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ పదాధికారులతో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు జిల్లా పార్టీ ఇంచార్జ్జి అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేస్తాం అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మాదిరిగా బూతులతో, సవాళ్లు – ప్రతిసవాళ్ల తో ప్రజల దృష్టిని మరల్చే అవసరం బీజేపీ కి లేదని అన్నారు. ప్రతి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ ప్రభంజనం సృష్టించాలని అన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

తాండూర్, జూలై 20 (ప్రభాత సమాచారం)

మండలంలోని గోపాల్ నగర్ గ్రామపంచాయతీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్యను సస్పెండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా డిఆర్డిఓ అధికారి కిషన్ ఉత్తర్వులు జారీ చేశారు. గోపాల్ నగర్ విధుల్లో నిర్లక్ష్యం, నర్సరీ నిర్వహణ, మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయడం వలన మొక్కలు ఎండిపోయినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ పై ఫిర్యాదులు అందాయి. దీంతో ఇటీవల డి ఆర్ డి ఎ ప్లాంటేషన్ మేనేజర్ క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపారు. నర్సరీ నిర్వహణ లోపం, విధుల్లో నిర్లక్ష్యం వహించడం వలన మొక్కలు ఎండిపోయాయని విచారణలో తేలింది. దీంతో ప్లాంటేషన్ మేనేజర్ ఫీల్డ్ అసిస్టెంట్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదికను అందజేశారు.

### అధిక ధరలకు యూరియా

## విక్రయిస్తే కఠిన చర్యలు

వేమనపల్లి, జూలై 20 (ప్రభాత సమాచారం)

మండలంలోని రైతులకు యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్ అన్నారు. మండలంలోని వేమనపల్లి, నీల్వాయి, ముల్కలపేట, గొర్లపల్లి, సుంపుటం గ్రామాలలోని ఫెర్టిలైజర్ షాపులను శనివారం ఆకస్మికంగ తనిఖీ చేసిన ఆయన స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, లైసెన్సులను, గోదాంలోని నిల్వలను పరిశీలించారు అనంతరం ఫెర్టిలైజర్ యజమా లతో మాట్లాడుతూ ఫెర్టిలైజర్, డిసిఎంఎస్, ప్యాక్స్, హాకా, ద్వారా యూరియా, ఇతర క్రిమిసంహారక మందులను అధిక ధరలకు అమ్ముతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి ఇకపై అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని రైతులకు తప్పనిసరిగా వారు కొనుగోలు చేసిన వాటికి బిల్లులను అందించాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సబ్సిడీ యూరియాను అందించాలని సూచించారు. రైతులతో మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయనానరు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి వీరన్న, ఏఈఓలు హెప్సిబా, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కుబిడే వెంకటేశం, రైతులు ఉన్నారు.

